జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 11 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :19 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఏ ర్యాంకుకు ఏ కాలేజీ?



## ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్..

**2025 కటాఫ్‌ల ఆధారంగా 2026లో అవకాశాలపై అంచనా**

**ప్రభుత్వ కాలేజీల్లో లక్షలోపు ర్యాంకులకు ఎక్కువ పోటీ**

**కొత్త ప్రభుత్వ కాలేజీల్లో మరింత దిగువ ర్యాంకులకూ చాన్స్**

**ప్రైవేట్ కన్వీనర్ కోటాలో 2--2.7 లక్షల ర్యాంకులకూ సీట్లు**



హైదరాబాద్:
రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీటు కోసం విద్యార్థుల దృష్టి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహించే కన్వీనర్ కోటా కౌన్సెలింగ్‌పై పడింది. ఆలిండియా కోటా కౌన్సెలింగ్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా, ఈనెల 13 నుంచి రాష్ట్ర కోటా కౌన్సెలింగ్ మొదలవుతోంది. గతేడాది కౌన్సెలింగ్‌లో ఏ స్థాయి ర్యాంకులకు ఎక్కడ సీట్లు దక్కాయన్నది ఈసారి విద్యార్థులకు మార్గదర్శకంగా మారనుంది. నీట్ ఫలితాల్లో ఎన్‌టీఏ ఇచ్చే దేశవ్యాప్త ర్యాంకే ఏఐఆర్ కాగా, తెలంగాణలో కాంపిటెంట్ అథారిటీ కోటాకు దరఖాస్తు చేసిన అర్హులైన అభ్యర్థులకు కాళోజీ వర్సిటీ స్థానికత, కేటగిరీ, రిజర్వేషన్లు తదితర నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించి స్టేట్ మెరిట్ ర్యాంకు ఇచ్చింది. ఈ లెక్కన రాష్ట్రం నుంచి 38,021 మంది ఏఐఆర్ కింద అర్హత పొందారు. అధికారిక మెరిట్ జాబితాలో ఒకే అభ్యర్థికి స్టేట్ మెరిట్‌తోపాటు 'నీట్ ర్యాంకు'రెండూ వేర్వేరు. ఉదాహరణకు ఈ సంవత్సరం ఆలిండియా కోటాలో 13వ ర్యాంకు వచ్చిన వీరయ్య గారి సాహూకు స్టేట్ మొదటి ర్యాంక్ వచ్చింది. గత సంవత్సరం కౌన్సెలింగ్ మెరిట్ జాబితాలో ఒక అభ్యర్థికి రాష్ట్ర మెరిట్ 1,989 కాగా నీట్ ర్యాంకు 65,090గా ఉంది. ఈ లెక్కన స్టేట్ ర్యాంకుతో సంబంధం లేకుండా జాతీయ స్థాయి ర్యాంక్స్ ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుంది. గాంధీ, ఉస్మానియా, కాకతీయ వంటి పాత ప్రభుత్వ వైద్య కళాశాలలకు పోటీ తీవ్రంగా ఉంటుంది. 2025 తొలి దశలో ఉస్మానియాలోనే ఓసీ అభ్యర్థులకు 681; 2,915 వంటి అత్యుత్తమ 'నీట్'ఆలిండియా ర్యాంకుల వద్ద సీట్ల కేటాయింపు జరిగింది. అయితే కేటగిరీ ఆధారంగా కటాఫ్‌లో భారీ తేడా ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపకేటగిరీలు, ఈడబ్ల్యూఎస్, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలు కలిసినప్పుడు అదే కాలేజీలో సీటు పొందిన చివరి ర్యాంకు మారుతుంది. 2025లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పాత ప్రభుత్వ కాలేజీలతో పోలిస్తే చివరి ర్యాంకులు దిగువకు వెళ్లాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని కొత్త జిల్లాల వైద్య కళాశాలల్లో చివరి రౌండ్లలో సీట్ల కోసం పోటీ తగ్గింది. 2026లో కూడా ఇదే ధోరణి కొనసాగితే లక్ష నుంచి 1.5 లక్షల పరిధిలోని ర్యాంకులు కొన్ని ప్రభుత్వ కాలేజీలకు పోటీ పడే అవకాశం ఉంది. రిజర్వేషన్ కేటగిరీల్లో ఈ పరిధి మరింత దిగువకు వెళ్లవచ్చు. ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో గతేడాది చివరి దశల్లో గణనీయంగా దిగువ ర్యాంకులకు కూడా సీట్లు వచ్చాయి. 2025 స్ట్రే వేకెన్సీ అలాట్‌మెంట్‌లో చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఓసీ కేటగిరీకి 2,05,624 ఆలిండియా ర్యాంకు వద్ద సీటు వచ్చింది.

# గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత ఉంటుంది

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

ప్రజలకు ఉపయోగపడే పనులే నిజమైన అభివృద్ధి

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

సొంత నిధులతో మల్లాపూర్ లో 04 ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు

హర్షం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు



# కాళికా మాత కరుణించు తల్లి

తాండూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ ఊరేగింపు

భారీగా తరలివచ్చిన భక్తులు

తాండూరులో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో మంతన్ గౌడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భీమప్ప, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ వాడలో తిరుగుతూ స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి



# 30న సికింద్రాబాద్ జింఖానాలో జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

## 35 నుంచి 100 ఏళ్ల వయసు క్రీడాకారులకు అవకాశం




**బోయిన్ పల్లి, ఆగస్టు 10.(ప్రజా జ్యోతి):**తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.సౌజన్య కాలనీలో అసోసియేషన్ సెక్రటరీ రాగిరు ప్రభుకుమార్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ రెడ్డి మాట్లాడారు. దేశంలో క్రీడలకు వయసు అడ్డంకి కాదని, అన్ని వయసుల వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లక్ష్యమన్నారు.

**. 35 నుంచి 100 ఏళ్ల వారికి అవకాశం..**

ఈ పోటీల్లో 35 నుంచి 100 సంవత్సరాల వయసు కలిగిన మాస్టర్స్ క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌తో పాటు మెడల్స్ అందజేస్తామని తెలిపారు.

**రాష్ట్ర, జాతీయ స్థాయికి అవకాశం..**

జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన మాస్టర్స్ క్రీడాకారులు నవంబర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని వెల్లడించారు.జింఖానా మైదానంలో జరిగే జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఏటీ చైర్మన్, ఎండీ, జంపన ప్రతాప్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ రాగిరు ప్రభుకుమార్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఘన సన్మానాలు

## కంచి మహేందర్ ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాలు

## భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి) :** ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని ఫతేనగర్‌లోని పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి పట్టణ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్ తదితరులు పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రముఖులను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

ఆలయ పరిసరాల్లో భక్తులతో పండుగ సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలు, భక్తుల సందడి, మంగళ వాయిద్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కాంచి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం, బోనాల వేడుకలు భక్తులను, స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# శరవేగంగా 30 పడకల ఆసుపత్రి పనులు

## స్లాబ్ దశకు చేరుకున్న నిర్మాణ పనులు సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

## వైద్య సిబ్బంది కొరత లేకుండా చర్యలు..

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డి

## వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప





**బషీరాబాద్, ఆగస్టు 10, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనులు స్లాబ్ దశకు చేరుకున్న నేపథ్యంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే బషీరాబాద్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గి, స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభం అనంతరం వైద్య సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప మాట్లాడుతూ ఆస్పత్రి త్వరగా ప్రారంభమై ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

## గ్రామ సమస్యలను పరిష్కరిద్దాం.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, సర్పంచ్ భీమప్ప





**బషీరాబాద్, ఆగస్టు 10, ప్రజా జ్యోతి:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో మంతన్ గౌడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భీమప్ప, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ వాడలో తిరుగుతూ స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులతో కలిసి పనిచేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావాలని, అందరి సహకారంతో మంతన్ గౌడ్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరలో అమ్మవారిని దర్శించుకున్న జంపన ప్రతాప్

. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. ఘనంగా సన్మానం



**బోయినపల్లి, ఆగస్టు 10.(ప్రజా జ్యోతి):** ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ న్యూ బోయినపల్లి నేతాజీనగర్‌లోని పోచమ్మ అమ్మవారి ఆలయం, మడ్‌ఫోర్ట్‌లోని శ్రీరాంనగర్ మహాకాళి ఆలయంను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకారం శ్రీరాంనగర్ మహాకాళి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జంపన ప్రతాప్ కృషి, సహకారంతోనే అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం. రాజు, ఉపాధ్యక్షుడు పి. శ్రీరామ్, జి. వెంకటేష్, ఆర్. రాజు, ఎం. హనుమంత్, ఎస్. ఉదయ్ కిరణ్, పరశురాం, యాదగిరి, లింగం, ఐలయ్య తదితర నేతాజీనగర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థులకు ఆర్థిక భరోసా

నీట్‌లో వైష్ణవి, రక్షిత.. ఎంసెట్‌లో ఆదిత్య ప్రతిభ

విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



**షాద్‌నగర్, ఆగస్టు 10(ప్రజాజ్యోతి):** పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వైష్ణవి, రక్షిత నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించగా, షాద్‌నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీకి చెందిన వై. ఆదిత్య ఎంసెట్‌లో ప్రతిభ కనబరిచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన వైష్ణవి, రక్షితలను ప్రత్యేకంగా అభినందించారు. వారి ఉన్నత చదువులకు తనవంతు సహకారంగా ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య, పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్‌రెడ్డి, తుర్పుగడ్డ తండా సర్పంచ్ థౌర్య, మాజీ కౌన్సిలర్లు చేట్ల నర్సింహా, యుగేందర్, మాజీ సర్పంచులు తాంద్ర విష్ణువర్ధన్‌రెడ్డి, యారం శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, మధు, ఇప్పలపల్లి ఉపసర్పంచ్ సహదేవ్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా మైతాఫ్ ఖాన్ గూడ గ్రామ పోచమ్మ దేవాలయంలో నందమూరి దీపిక జానకిరామ్ ప్రత్యేక పూజలు..



**శంకర్ పల్లి: ఆగస్టు 10( ప్రజా జ్యోతి)** ఆదివారం బోనాల పండుగ సందర్భంగా నందమూరి దీపిక జానకిరామ్ వికారాబాద్ జిల్లా, నవాబు పేట్ మండలం, మైతాప్ ఖాన్ గూడ గ్రామంలో వెలసిన పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు మైతాపఖాన్ గూడ గ్రామానికి విచ్చేసి, పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆషాడ మాసంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు బోనాల పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైతాప్ ఖాన్ గూడకు విచ్చేసిన నందమూరి దీపిక జానకిరామ్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల కోసం శ్రమించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్**
**పాలకమండలిని అభినందించిన ఎమ్మెల్యే**
**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పిన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యులు**





**తాండూరు ఆగస్టు 10 ప్రజా జ్యోతి :-** తాండూరు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వైస్ చైర్మన్ సభ్యులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వడ్డె శ్రీనివాస్,వైస్ చైర్మన్ షేక్ కాశీం,పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ కాశీం,నూతన డైరెక్టర్లను సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం శ్రమించాల్సిన అవసరం ఉందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తున్న విధంగానే తాండూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల పక్షాన నిలవాలని గుర్తు చేశారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు రైతుల అవసరాల కోసం సహాయకులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, మాజీ యం పి పి శరణ్ బసప్ప,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీశ్వర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వం -- ప్రజలపై భారాలు

**కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాటం ఉధృతం**
**పరిగిలో జైల్ భరో సందర్భంగా రాస్తారోకో**







**పరిగి, ఆగష్టు 10 (ప్రజాజ్యోతి):** కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణంలోని బస్టాండ్ ముందు రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఈ. రామకృష్ణ, అంగన్వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. నర్సమ్మ, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే. మంగమ్మ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, రైతుల సమస్యలను పక్కనపెట్టి, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అనుసరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి గ్రామీణ పేదల ఉపాధిపై దాడి చేస్తోందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడవునా పని లేకపోవడంతో వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడ్ల పేరుతో బలహీనపరిచి యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్చారని అన్నారు. ఎనిమిది గంటల పని హక్కును, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, కార్మిక సంఘాల హక్కులను దెబ్బతీసే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు. రైతుల పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల రుణభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశా తదితర స్కీమ్ వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని నాయకులు విమర్శించారు. వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించకుండా సంవత్సరాల తరబడి పనిచేయించుకోవడం అన్యాయమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారుతున్నా కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజల జేబులపై భారాలు వేసి కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ విధానంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, దేశ సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం, ప్రజా సంక్షేమ రంగాల్లో పెట్టుబడులను తగ్గించడం వంటి విధానాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా నిలబడితే ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం సాధ్యమేనని నాయకులు అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి హబీబ్, సత్తయ్య, స్వరూప, విజయా, వరలక్ష్మి, పద్మ, రఘురాం, సత్యయ్య, మరియు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో కొత్త దారులు స్టార్టప్‌లతో ఉపాధి

**మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**
**ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా**
**.. ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి : వి. జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** మారుతున్న సాంకేతికతతో యువతకు గతంతో పోలిస్తే ఎన్నో అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ సాంకేతికత, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకుని తమ ప్రతిభకు పదును పెట్టాలని సూచించారు. గచ్చిబౌలిలోని డ్రేపర్ స్టార్టప్ హౌస్‌లో నిర్వహించిన 'ఫౌండర్ ఫోర్జ్ఎక్స్--జర్నీ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎపిసోడ్--2)' కార్యక్రమంలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు.తాము చదువుకునే రోజుల్లో ఇన్ని అవకాశాలు లేవని.. ఇప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని చెప్పారు. ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా కాకుండా.. తమ ఆలోచనలకు వ్యాపార రూపమిచ్చి స్టార్టప్‌లు నెలకొల్పాలని సూచించారు. తద్వారా తాము ఉపాధి పొందడంతోపాటు మరికొందరికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగవచ్చన్నారు. కమ్యూనికేషన్, బృందంగా పనిచేయడం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానానికి ఆచరణాత్మక అనుభవాన్ని జోడించుకోవాలన్నారు. డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యంపై దృష్టి సారించాలని.. వైఫల్యాలను అనుభవాలుగా మలుచుకుని విజయం సాధించే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం ఎంతో కష్టపడుతున్నారని.. యువత సాధించే విజయమే వారి శ్రమకు తగిన ప్రతిఫలమని అన్నారు. విద్య, ఉద్యోగం, భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగి తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ, మల్లారెడ్డి యూనివర్సిటీలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**. ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం**





**బోయిన్ పల్లి, ఆగష్టు 10 ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి పరిధిలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, ఆర్.కె. పురంలో ఈ కార్యక్రమం జరిగింది.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, ట్రాఫిక్--× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జి. శంకర్ రాజు, ఏసీపీ ట్రాఫిక్, తిరుమలగిరి డివిజన్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగదారులుగా వ్యవహరించడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్‌ఫోన్ వినియోగించకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.లేన్ క్రమశిక్షణ పాటించడం, వేగ నియంత్రణతో వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని వివరించారు.

'ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం' అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ.వి. రమణయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి, ఎస్ఐలు, అర్చనా రాయ్, ప్రిన్సిపల్, డా. సుధా మీనన్, కౌన్సిలర్, ఆర్మీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులు, పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత ప్రోత్సహిస్తూ, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగదారులుగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి సేవలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..





**శంకర్ పల్లి: ఆగస్ట్ 10( ప్రజా జ్యోతి )** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ కడకంచి కుమార్ ఎమ్మెల్యేను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన శివలింగాన్ని దర్శించుకుని అభిషేకాలు చేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. ఆకుపచ్చ శివలింగాలు ఉండటం చాలా అరుదు అని, లింగంపై బ్రహ్మసూత్రపు గీతలు ఉండడం చాలా విశేషమని తెలియజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ సాకలి నరసింహులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, దేవాలయ కోశాధికారి ప్రశాంత్ గౌడ్, చెందిప్ప గ్రామ బీసీ సంఘం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, దోసాడ డాకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాలాల్‌లో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**యాలాల్ (ఆగస్టు10 )ప్రజా జ్యోతి** మండలం కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాలాల్ మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ విజయక్క శ్రీమంత కానుక కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ మహిళలకు గడప గడప కి వెళ్లి శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు, తదుపరి బాలింతలకు జనని కిట్స్ అందజేశారు.అనంతరం యాలాల్ నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులను వాడటం మానేసి, పునర్వినియోగ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ తరపున తయారు చేయించిన బ్యాగులను యాలాల్ ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ,తాండూర్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి వెళ్లి గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహిస్తూ, జనని కిట్స్ అందించడంతో పాటు ప్రజలకు సిపిఆర్ శిక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, ప్రకాష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ కమ్మరి శేఖర్,అమ్రేష్ ముదిరాజ్, నర్సిములు మాలిగేరి,బల్ రాజ్,చిట్లపల్లి రవి,సురేష్ మంగలి అనంతమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, నాయకులు, కార్యకర్తలు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై సాధు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, అధ్యక్షులు నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, విఠల్ రెడ్డి, మైకేల్, సంజీవరావు, జి.వి.ఆర్., రంగమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ మహిళలకు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాధు ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

# రామాంతపూర్ పలారం బండి ఊరేగింపులో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు10(ప్రజాజ్యోతి):** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ భరత్ నగర్ లో టీం యోదాస్ సలీం, సన్నీ, తరుణ్, శేషు, యోగి, శివ, అరవింద్, విష్ణు, బన్నీ, పవన్, మహి, భరత్,ఆధ్వర్యం లో పలారం బండి ఊరేగింపు లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పెద్దిరాజు సందీప్,ఎండీ తోఫిక్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, అరుణ్ పటేల్,సాగ శ్రీధర్, భాస్కర్ గంగపుత్ర, ముందు మురళి కృష్ణారెడ్డి, ముత్యాల బాబు, భాస్కర్, సచిన్, శంకర్, చింటూ, నవీన్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రామంతపూర్ మహంకాళి టెంపుల్ తొలి బోనంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి)** సోమవారం ఉదయం రామంతపూర్ గ్రామం లోని పెద్ద మ్యాథర్ తొలి బోనం శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారికి సమర్పించడం జరిగింది , ఈ కార్యక్రమంలో రామంతపూర్ గ్రామ పని బాటల వారు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో యొక్క బోనం కార్యక్రమం లో రామంతపూర్ మహంకాళి బోనాల ఉత్స కమిటీ అధ్యక్షులు బుర్ర రాజేశ్వర్ వైస్ ప్రెసిడెంట్ వల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి,ఐలేశ్వర్, బండారి శివకుమార్,డాక్టర్, ముత్యాల జంగయ్య బి.ఆర్.అంబేద్కర్ సేవ సంఘం చైర్మన్ ముత్యాల నరసింహ పాల్గొన్నారు , రామంతపూర్ గ్రామ పెద్ద మ్యాతర్లకు గ్రామ పని బాటల వారికి రామంతపూర్ గ్రామ (పెద్ద కాపు) నామ్ రాజి రెడ్డి వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామ్ రాజ్ రెడ్డి,పని బాటల వారికి శల్వాలతో సత్కరించడం జరిగింది,రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల నరేష్ రామంతపూర్ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ శగా శ్రీధర్, మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త ముదిగొండ అరుణ్ సాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల బాబురావు,ముత్యాల లక్ష్మణ్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ముత్యాల అంజయ్య ముత్యాల రమేష్ ముత్యాల పాపయ్య ముత్యాల హరి దర్శన్ ముత్యాల ముత్యాల ప్రేమ కుమార్ బొడ్డుపల్లి రాజేష్ బొడ్డుపల్లి భీమ్ బొడ్డుపల్లి శంభ లింగం గుడ్డుపల్లి జిత్తు అరుకల రాము మంగలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు పట్టా డాక్యుమెంట్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**387 మంది రైతులకు పట్టా డాక్యుమెంట్ల పంపిణీ**

**మేడిపల్లి 199, నానక్ నగర్ 42, తాడిపర్తి 71, కుర్మిద్ద 75**

**తహసిల్దార్ అయ్యప్ప**



**యాచారం, ఆగస్ట్ 10 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతుల ప్లాట్ల పట్టాల డాక్యుమెంట్లు రైతుల చేతులకు అందనున్నాయి. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన నాలుగు గ్రామాల రైతులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నేడు పట్టా డాక్యుమెంట్లు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ అయ్యప్ప తెలిపారు. ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పంపిణీ చేయనున్నారని చెప్పారు. 387 మంది రైతులకు పట్టా డాక్యుమెంట్ లు ఇవ్వనున్నారని చెప్పారు. 60 గజాల నుంచి 544 గజాల వరకు ప్లాట్లు పొందిన రైతులందరికీ పట్టాల పంపిణీ జరగనుందని చెప్పారు. మేడిపల్లి -199, నానక్ నగర్ -42, తాడిపర్తి -71, కుర్మిద్ద -75 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేయనున్నారని చెప్పారు. రైతులంతా సకాలంలో హాజరుకావాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. .

# తల్లితో సహా ఇద్దరు పిల్లల అదృశ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు10(ప్రజాజ్యోతి)** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పలిపట్టు సునీల్‌కుమార్‌కు సుమారు ఐదేళ్ల క్రితం మల్లీశ్వరి అలియాస్ మౌనిక (22)తో వివాహమైంది. వీరికి జ్ఞాన్విక్, గీతాన్విక అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.సునీల్‌కుమార్ చైతన్యపురిలోని హెచ్‌పీ పెట్రోల్ బంకులో పనిచేస్తూ, అప్పుడప్పుడు లారీ డ్రైవర్‌గా కూడా వెళ్తుంటాడు. ఈ నెల 6న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో కుటుంబ విషయమై భార్య మల్లీశ్వరితో గొడవ జరిగింది. అనంతరం సునీల్‌కుమార్ లారీ డ్రైవింగ్‌కు వెళ్లిపోయాడు.ఈ నెల 9న ఉదయం సుమారు 5 గంటలకు రావి నారాయణరెడ్డి కాలనీలోని ఇంటికి తిరిగి వచ్చి చూడగా భార్య మల్లీశ్వరి అలియాస్ మౌనిక, పిల్లలు జ్ఞాన్విక్, గీతాన్విక కనిపించలేదు. మల్లీశ్వరి వద్ద సెల్‌ఫోన్ కూడా లేదని తెలిపారు. బంధువులు, చుట్టుపక్కల వారిని విచారించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు.దీంతో సునీల్‌కుమార్ హయత్ నగర్ పోలీసులను ఆశ్రయించి తన భార్య, ఇద్దరు పిల్లలను గుర్తించి ఆచూకీ తెలియజేసి, వారిని వెతికి పెట్టేందుకు సహకరించాలని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 18తో భాగస్వామ్యం




హైదరాబాద్:ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ఈ రోజు కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 18తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది, దీని ద్వారా ఈ నూతన భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మరియు విశ్వసనీయమైన టెలివిజన్ కార్యక్రమాలలో ఒకదానితో అనుసంధానమవుతోంది. రెండు దశాబ్దాలకు పైగా, కేబీసీ మరియు దాని ప్రఖ్యాత వ్యాఖ్యాత అమితాబ్ బచ్చన్ విశ్వసనీయత, జ్ఞానం మరియు ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచారు, తద్వారా భారతీయ ప్రేక్షకుల అనేక తరాల విశ్వాసాన్ని సంపాదించారు. ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్‌కు, ఈ భాగస్వామ్యం విశ్వాసం అనేది కోరి పొందేది కాదు, కాలక్రమేణా సంపాదించుకోవలసినది అనే ఉమ్మడి నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది.ఒక యువ భారతీయ సాంకేతిక బ్రాండ్‌గా, ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ పారదర్శకత, గోప్యత మరియు వినియోగదారు-కేంద్రీకృత సాంకేతికత ఆధారంగా తన ప్రయాణాన్ని రూపొందించుకుంటోంది. కేబీసీతో ఈ భాగస్వామ్యం, ఈ దృక్పథాన్ని భారతదేశం అంతటా లక్షలాది గృహాలకు చేరవేసే అవకాశాన్ని బ్రాండ్‌కు అందిస్తుంది.

# ఉప్పల్ మినీ శిల్పరామం హ్యాండ్లూమ్ ఎక్సపో





**ఉప్పల్,ఆగస్టు10(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో నేటి తో హ్యాండ్లూమ్ ఎక్స్పో ముగిసింది. ప్రత్యేకంగా మహిళలకోసం ఏర్పాటు చేసిన చేనేత చీరల ఎక్సిహిబిషన్ అందరిని ఆకట్టుకుంది. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఇందిరా కళాక్షేత్రం శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక స్తుతి, బ్రహ్మాంజలి, కృష్ణ జనన శబ్దం, దశావతారం, కొలువైతి వ రంగా సాయి, బృందావన నిలయే, నారాయణీయం, తిల్లాన అంశాలను కళాకారులూ మహతి, స్నేహ, నమ్రత, శ్రావణి, అక్షిత, శ్రేష్ఠ, సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి ఫలితం

**కుషాయిగూడ చర్లపల్లి అభివృద్ధికి రూ.6.69 కోట్లు మంజూరు**



**ఉప్పల్,ఆగస్టు10(ప్రజాజ్యోతి):**
కుషాయిగూడ అభివృద్ధికి: రూ.4.32 కోట్లు
చర్లపల్లి అభివృద్ధికి: రూ.2.37 కోట్లు మొత్తం: రూ.6.69 కోట్లు“మాటల్లో కాదు అభివృద్ధిలోనే మా నిబద్ధత!” ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. అని నేమురి మహేష్ గౌడ్ అన్నారు

# అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న ముద్దం నర్సింహ యాదవ్

**ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలకు బోనాల శుభాకాంక్షలు**



**బోయిన్ పల్లి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆషాఢ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# వాటర్ స్పోర్ట్స్‌లో తెలంగాణ గిరిజన క్రీడాకారుల సత్తా

**మూడు రాష్ట్రాల్లో 18 పతకాలు కైవసం**







**బోయినపల్లి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** జాతీయ స్థాయి వాటర్ స్పోర్ట్స్ పోటీల్లో తెలంగాణ గిరిజన పాఠశాలల క్రీడాకారులు సత్తా చాటారు. ఆగస్టు 5 నుంచి 10 వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా, రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన కానోయింగ్, రోయింగ్, స్విమ్మింగ్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు మొత్తం 18 పతకాలు సాధించారు.భోపాల్‌లో జరిగిన కానోయ్ స్ప్రింట్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో 4 స్వర్ణాలు, 3 రజతాలు, 1 కాంస్య పతకం సాధించగా, కోల్‌కతాలో జరిగిన సబ్‌జూనియర్ నేషనల్ రోయింగ్ చాంపియన్‌షిప్‌లో 3 స్వర్ణాలు, 1 రజతం, 2 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. జైపూర్‌లో జరిగిన జాతీయ జూనియర్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించారు.జాతీయ స్థాయిలో తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన క్రీడాకారులు, కోచ్‌లను రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తదితరులు అభినందించినట్లు తెలంగాణ గిరిజన శాఖ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు.

# ఆల్విన్ కాలనీలో భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ఫలహార బండి ఊరేగింపు

**ఫలహార బండి ఊరేగింపు లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)** :శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ శ్రీ మహంకాళి బోనాల జాతర సందర్భంగా అల్విన్ కాలనీ ఫేస్2 కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళ అధ్యకురాలు శ్రీదేవీ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ నుండి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం పాలహార బండి పోతారాజుల విన్యాసం, ఆల్విన్ సొసైటీ పెద్దలు కృష్ణరెడ్డి, సమ్మారెడ్డి, కొండారెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాసరావుల ప్రోద్బలంతో ఉరేగిపు నిర్వహించడం అమ్మవారి దివ్యమైన ఆశిషులు ప్రజాలందరిపైన ఉండాలని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి అమ్మవారి ఊరేగింపు దర్శన భాగ్యం కల్పించిన సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెల్పుతూ వారి ఆదరణ ప్రేమ నాపై ఎల్లవేళలా ఇలాగే కొనసాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్ట సాయి స్వరూప్, బంగారి సాగర్, ఎల్లాగౌడ్, దాయనంద్, రాజుయాదవ్, నవీన్, దీరాజ్ తదితరులతోపాటు కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు




**కూకట్ పల్లి, అగస్ట్ 10 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో మున్నూరు కాపు సంఘం సభ్యులు, యువకులు, సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా జీత్ రావు, తూము నర్సింగ్ రావు, జగదీష్, వేణు, బాబు రావు, యువక మండలి అధ్యక్షుడు తూము మనోజ్ కుమార్, సప్పిడి వెంకటేష్, యువక మండలి ప్రధాన కార్యదర్శి సప్పిడి శశాంక్ తో పాటు మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 54-పరిగి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి

**హాజరుకాని, బదిలీ, మరణం వంటి ఏఎస్‌డీలతో సహా అన్ని ఈఎఫ్‌ల ధృవీకరణ పూర్తి -- 2.76 లక్షల ఓటర్ల వివరాలు పరిశీలన పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం**

**పరిగి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ హాజరుకాని, బదిలీ, మరణం (ఏఎస్‌డీ) కేసులతో సహా 100 శాతం పూర్తయినట్లు ఆర్డీఓ ఽ ఈఆర్ఓ వాసు చంద్ర వెల్లడించారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు, పరిగి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌ల పంపిణీ, ధృవీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని దోమ, గండీడ్, మహ్మదాబాద్, కుల్కచర్ల, చౌడాపూర్, పరిగి మున్సిపాలిటీ, పరిగి రూరల్, పుదూర్ మండలాల్లో మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లను పంపిణీ చేసి 100 శాతం ధృవీకరణ చేపట్టారు. వీటిలో 2,23,388 ఈఎఫ్‌లు డిజిటలైజ్ చేయబడగా, మొత్తం డిజిటలైజేషన్ శాతం 80.86గా నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే పరిగి రూరల్ మండలం 88.52 శాతం డిజిటలైజేషన్‌తో అగ్రస్థానంలో నిలిచింది. కుల్కచర్ల మండలంలో 82.96 శాతం, దోమలో 81.40 శాతం, చౌడాపూర్‌లో 81.63 శాతం, గండీడ్‌లో 80.61 శాతం, మహ్మదాబాద్‌లో 79.99 శాతం, పుదూర్‌లో 78.94 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. పరిగి మున్సిపాలిటీలో 72.07 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. మొత్తం 305 మంది బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరించారు.




యూఈఎఫ్‌ల కింద మరణాలు, శాశ్వత బదిలీలు, ఇప్పటికే నమోదు చేసుకున్న వారు, గైర్హాజరు ఓటర్ల వివరాలను గుర్తించి నమోదు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,76,257 ఈఎఫ్‌లు ధృవీకరించబడినట్లు అధికారులు తెలిపారు.

# బోనాల వేడుకలో సర్పంచ్ కుటుంబంపై దాడి..!

**పండుగ పూటే దాడి దుమారం..**

**మోమిన్‌పేట్. ఆగస్టు 10 ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కొత్త కోలుకుంద గ్రామంలో దుర్గమ్మ బోనాల వేడుకలు జరుగుతున్న వేళ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆదివారం గ్రామంలో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులపై కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు వీడియోలో నమోదై ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పండుగ వేళ గ్రామస్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో ఒక్కసారిగా చోటుచేసుకున్న దాడితో సర్పంచ్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రజాప్రతినిధి కుటుంబంపైనే బహిరంగంగా దాడి జరగడం పట్ల గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది.

**పండుగలోనే దాడి.. అసలు కారణమేంటి?**

దుర్గమ్మ బోనాల వంటి పవిత్రమైన వేడుకలో శాంతియుత వాతావరణాన్ని చెడగొడుతూ సర్పంచ్ కుటుంబంపై దాడికి పాల్పడటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన పండుగ వేదికపై ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పలువురు పేర్కొంటున్నారు. దాడికి సంబంధించిన వీడియో బయటకు రావడంతో ఘటనపై మరింత చర్చ మొదలైంది. పండుగ సందర్భంగా జరిగిన ఈ ఘటన వెనుక అసలు కారణాలేమిటి? దాడికి పాల్పడిన వారు ఎవరు? అనే అంశాలపై పోలీసులు




పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. డీఎస్పీ, ఎస్సైని ఆశ్రయించిన సర్పంచ్ దంపతులు ఈ ఘటనపై సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ దంపతులు సోమవారం వికారాబాద్ డీఎస్పీ అంజయ్యను, మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబంపై జరిగిన దాడికి సంబంధించిన వీడియో ఆధారాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సర్పంచ్ కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు. ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే.. సామాన్యుల పరిస్థితి ఏంటి? గ్రామంలో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్ కుటుంబంపైనే పండుగ వేళ దాడి జరగడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బోనాల పండుగను భక్తి, ఆనందాలతో జరుపుకోవాల్సిన వేళ చోటుచేసుకున్న ఈ దాడి ఘటనకు బాధ్యులెవరో తేల్చి, చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి హన్మంతు జన్మదిన వేడుకలు

**మనమండ్లతో సరదాగా గడిపిన హన్మంతు**

**శుభాకాంక్షలు చెప్పిన కుటుంబ సభ్యులు అభిమానులు**

**తాండూరు ఆగస్టు 10 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి హన్మంతు జన్మదిన వేడుకలు అయన నివాసంలో కుటుంబ సభ్యులు, మనుమండ్ల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో హన్మంతును శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.అనంతరం కుటుంబ సభ్యులు కలిసి కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతోమంది అభిమానుల ఆదరణ పొందడంతో పాటు తన 61 వ సంవత్సరంలో కూడా తనకు దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడం చాలా సంతోషకరమని చెప్పారు. 1990



సంవత్సరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి అడుగుపెట్టిన అనంతరం సుమారు 250 మంది పేదల పెళ్లిలకు తనవంతుగా ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. తను నమ్మిన వ్యక్తులకు వెన్నుతన్నుగా ఉండి ఆర్థిక సహాయం చేయడంతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో ఎలా రాణించాలో కూడా సూచించడం జరిగింది అన్నారు. అదేవిధంగా కొన్ని పుణ్యాలు చేస్తే దేవుడు కరుణిస్తాడు అనే విధంగా తనకు మూడుసార్లు హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పటికీ దేవుడు తనకు మంచి శక్తిని ఇవ్వడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కూడా ఇచ్చాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అభిమానులు ఉన్నారు.

# కనకమామిడి గ్రామంలో బోనాల సందడి

**భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకున్న చిన్నారులు**

**సంప్రదాయాల పట్ల చిన్నారుల ఆసక్తి**

**మొయినాబాద్ : ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చిన్నారులు హర్షిత, రక్షిత ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా బోనాలను నెత్తిపై ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి తరలించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ఆలయానికి చేరుకున్న చిన్నారులను చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల వారు చూపుతున్న ఆసక్తిని పలువురు అభినందించారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి భక్తులు



మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయ పద్ధతిలో బోనాలు ఎత్తుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల పండుగ ద్వారా తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు వాసుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజా సమస్యల పరిష్కారానికి వాసు చేస్తున్న కృషి అభినందనీయం: ముద్దం నర్సింహా యాదవ్**

**బోయిన్‌పల్లి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు వాసుని మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. వాసు గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో వాసు పోషించిన పాత్ర, ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న నిరంతర పోరాటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పండు గౌడ్, రాజు (ఆటోస్టాండ్), మల్లికార్జున కాలనీ అధ్యక్షులు, నరేందర్, మహిపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, రవి, మోహన్ తదితరులు పాల్గొని వాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ చక్రిపురం ప్రాంతంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువత నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే ఉత్సాహం గా పాల్గొని వారితో కలిసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ ఐక్యత,సోదరభావం తో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.తీజ్ పండుగ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలందరూ సుఖసంతోషాల తో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నేమూరి మహేష్ గౌడ్, మహేందర్ శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సుధాకర్, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, రవి.బి ఆర్ యస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంక్ కాలనీలోని స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను పర్యవేక్షణ

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**యుద్ధ ప్రాతిపతకన బ్యాంక్ కాలనీ బాక్స్ డ్రైన్ పనులు**

**ఉప్పల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి)** బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో సుమారు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులు మరియు కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ పిస్తా హౌస్ బ్యాంక్ కాలనీ మీదుగా వర్షపు నీరు పోవడానికి గతంలో బ్యాంక్ కాలనీ విజ్ఞాన్ స్కూల్ నుండి ఆటో స్టాండ్ వరకు 1000 ఎం,ఎశీ, పైప్ లైన్ వేయడం జరిగిందని అదేవిధంగా బ్యాంక్ కాలనీ ఫణి మెడికల్ షాప్ నుండి సాయిరాం నగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ వరకు బాక్స్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని ఇప్పుడు బ్యాంక్ కాలనీ ఆటో స్టాండ్ నుండి ఫణి మెడికల్ షాప్ వరకు నాలుగు ఫీట్ల వెడల్పుతో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో శంకుస్థాపన చేసుకోవడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ సోమవారం కాంట్రాక్టర్ తో ఆ పనులను పర్యవేక్షిస్తూ బ్యాంకు కాలనీ మెయిన్ రోడ్డు కావడం వల్ల యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలకు సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్మాణ సమయం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని,కాంట్రాక్టర్ తో అన్నారు



# తాండూర్ ఏఎంసీ డైరెక్టర్‌గా సత్యనారాయణ రెడ్డి

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటా: సత్యనారాయణ రెడ్డి**

**యాలాల ఆగస్టు 10 ప్రజా జ్యోతి** తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో తనకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని యాలాల మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి తెలిపారు.తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తనకు చోటు కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనను ఏఎంసీ డైరెక్టర్‌గా ఎంపిక చేయడానికి సహకరించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,యాలాల మాజీ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలకు సత్యనారాయణ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్ కమిటీ పాలకవర్గంలో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



# ఆయుష్ వైద్య విద్యార్థులపై వివక్షను ఆపాలి, స్టైపెండ్ వెంటనే పెంచాలి

**స్టైపెండ్ పెంచకుండా విద్యార్థులతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది,**

**ఆయుష్ విద్యార్థుల దీక్షకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు**

**కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**





**ఉప్పల్,ఆగస్టు10(ప్రజాజ్యోతి):** రామంతాపూర్ జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియోపతిక్ మెడికల్ కాలేజీతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆయుష్ విద్యాసంస్థల హౌస్ సర్జన్స్, పీజీ స్కాలర్స్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేపట్టిన నిరవధిక దీక్షకు ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఏడవ రోజు వైద్య విద్యార్థుల దీక్షకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆయుష్ విద్యార్థులు సంవత్సరాలుగా తక్కువ స్టైపెండ్ చెల్లించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వివక్షకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే దీక్షకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 2016 తర్వాత నిలిచిపోయిన స్టైపెండ్ పెంపును వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం తెలంగాణలో ఆయుష్ పీజీ స్కాలర్స్‌కు సుమారు 30,000 మాత్రమే అందుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ?60,000 వరకు అందుతున్నట్లు తెలిపారు. ధరలు, విద్యా ఖర్చులు, జీవన వ్యయం పెరుగుతున్నా తెలంగాణలో మాత్రం స్టైపెండ్ పెంచకపోవడం అన్యాయమన్నారు. పక్క రాష్ట్రాల్లో సముచిత స్టైపెండ్ అందిస్తున్నప్పుడు తెలంగాణ విద్యార్థులకు ఎందుకు ఇవ్వడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయుష్ విద్యార్థుల సమస్యను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్చలకు పిలిచి స్టైపెండ్ పెంపు, పెండింగ్ బకాయిల విడుదల, ఇతర వైద్య విద్యార్థులతో సమాన హక్కులు కల్పించాలి అని వారు కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల పోరాటానికి పూర్తి అండగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని వారు హెచ్చరించారు. ఈ దీక్షలో ఆయుష్ వైద్య విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు నితిన్, వైద్య విద్యార్థులు శ్రవణ్ కుమార్, రామస్వామి, లతో పాటు 200మంది పాల్గొన్నారు.

# ఘనంగా దేవర వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి దాతల సేవా కానుక**

**పెయింటింగ్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేసిన శ్రీకాంత్‌రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్**





**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి):** ప్రజల కష్టాల్లో తోడుగా నిలుస్తూ.. ఆపదలో అండగా ఉంటూ.. పిలిచిన వెంటనే పలికే నేతగా ప్రజల మన్ననలు పొందుతున్న పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవర వెంకట్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి దాతలు గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్ తమ స్వంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాల వంటగది, భవనం ముందు భాగానికి పెయింటింగ్, బోధనా గదిలో గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం 10 ట్యూబ్‌లైట్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, 2 టేబుల్ ఫ్యాన్లులిలి అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి దంపతులకు విద్యార్థులు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. లిదేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూలి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ఖర్చు చేసి వసతులు కల్పించిన గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్‌లను ఆమె అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో దాతల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరింత మంది దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వడ్ల ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో...

**ఇబ్రహీంపట్నం చౌరస్తాలో రాస్తారోకో**

**సాగర్ రహదారిపై బైఠాయించిన సిపిఎం నాయకులు**

**ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలింపు**




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ లు, మతోన్మాదం నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జైల్ భరోకు పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం చౌరస్తా సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించడంతో, సిపిఎం నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్, పెట్టుబడుదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద, సంస్కరణలను వేగవంతంగా అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసింది. 2025విద్యుత్ సవరణల బిల్లు, విత్తన చట్టానికి ప్రతిపాదించారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేశారు. రోజువారి పని దినాన్ని 8గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ గాలికి వదిలేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదు. లేబర్ కోడ్స్ అమలు అయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు కోల్పోతారు. వెంటనే 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీస మద్దతు ధర అమలు జరగకపోవడం వల్ల రైతులు ఏటా 4లక్షల కోట్లు నష్టపోతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలతోపాటు పంట రుణాల సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యం కల్పించాలి. కనీసం మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ విబిజి రామ్ జి గా తీసుకు వచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంత్యోదయ పథకం ద్వారా నిరుపేదలకు 35 కేజీల బియ్యాన్ని రద్దుచేసి ఒక్కొక్క మనిషికి 7 కేజీలు మాత్రమే ఇవ్వాలని ఆహార భద్రత చట్టంలో తీసుకువచ్చిన సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. 2025 విద్యుత్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలి ఈ చట్ట ప్రకారం విద్యుత్ ఉత్పత్తి బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి పోవడంతో తెలంగాణలో వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తును సరఫరా గ్యారెంటీ ఉండదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ప్రజలందరు నయా ఉదారవాద, సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రుద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, స్వప్న, ఎల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు ముసిలయ్య, బుగ్గరాములు, రావుల జంగయ్య, తావు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, కందుకూరి జగన్, జిల్లా ఉపాధ్యక్షులు చాతళ్ల జంగయ్య, సైదమ్మ, కుమార్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరంగ్, శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల మహేష్, కంబాలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లో పాల్గొన్న

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** ఆషాఢమాస బోనాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్, రాయదుర్గం,దర్గా గ్రామం,సాయి నగర్ కాలనీ లలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,అలాగే అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.ఎంతో భక్తి ,శ్రద్ధలతో నిర్వహించే బోనాలు వేడుకలు, ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్,నరేందర్ ముదిరాజ్, కాలనీవాసులు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యం

**ఇంటి నుంచి వెళ్లిన రాములు.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



**కూకట్ పల్లి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) :** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాయి ప్రశాంత్ కాలనీ, తులసి నగర్ కమిటీ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న కత్రావత్ రాములు (60) అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5న రాత్రి సుమారు 8 గంటల సమయంలో రాములు, కుటుంబ సభ్యుల మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో బుజ్జితో మాటామాటా తీవ్రరూపం దాల్చడంతో ఆయనను ఇంటి నుంచి వెళ్లిపోవాలని చెప్పినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన రాములు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆ రాత్రి ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్‌డ్ ఆఫ్ వస్తుండటంతో ఆందోళనకు గురయ్యారు. బంధువులను సంప్రదించినా సమాచారం లభించలేదు. అయితే ఆగస్టు 7న ఉదయం సుమారు 10 గంటల సమయంలో బంధువు వినోద్ రాములను చూసినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఆ తర్వాత నుంచి ఆయన ఫోన్ స్విచ్‌డ్ ఆఫ్‌లో ఉండటంతో ప్రస్తుతం ఆచూకీ తెలియరాలేదు. రాములు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఎత్తు సుమారు 5 అడుగులు. ఈ ఘటనపై ఆయన భార్య కత్రావత్ జెమిని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేపీహెచ్‌బీ పోలీసులు అదృశ్యం కేసుగా నమోదు చేసి రాములు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. రాములు గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి తో మల్లారెడ్డి కళాశాల లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశం



**ఉప్పల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులకు మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రాయితీ కల్పించే అంశంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి తో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించి, వారు ఉన్నత విద్యను కొనసాగించేలా సహకరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కొడిచెర్లలో ఆధ్యాత్మిక శోభ

**కన్నులపండుగగా ప్రారంభమైన ఆషాఢ బోనాల మహోత్సవాలు**

**అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలి**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ**





**కొత్తూరు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** మన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగ కోడిచెర్ల గ్రామంలో అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా ప్రారంభమైంది. గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూరు మండలంలోని కోడిచెర్ల గ్రామంలో గ్రామ సర్పంచి దయ్యాల నరసమ్మ తనయుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఈటమోని వెంకటమ్మ తనయుడు జంగయ్య ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ ఆడపడుచులు ఆధ్యాత్మిక నిష్టతో,భక్తిప్రపత్తులతో బోనాలను శిరస్సున ధరించి, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ ఆలయానికి చేరుకోనున్నారు. బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు లావణ్య మల్లేష్,జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ అమృత మోహన్ నాయక్,దన్నాడ జంగయ్య,నరసింహారెడ్డి,కల్లెం మాణిక్య రెడ్డి,రాజు,బాబు రాజు నాయక్,మంగలి వినయ్ మాజీ డైరెక్టర్ చెన్నయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ఏఎంసీ డైరెక్టర్లలో యాలాల మండలానికి అధిక ప్రాధాన్యత

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటాం: మంగలి మల్లయ్య**



**యాలాల ఆగస్టు 10ప్రజా జ్యోతి :** తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పాలకవర్గంలో యాలాల మండలానికి చెందిన ఆరుగురికి డైరెక్టర్లుగా అవకాశం కల్పించడంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యాలాల మండలం నుంచి మంగలి మల్లయ్య,సత్యనారాయణ రెడ్డి, డప్పు నర్సిములు,ఉపల్లి నర్సిములు,శంకర్,రాజుగౌడ్‌లకు ఏఎంసీ డైరెక్టర్లుగా అవకాశం దక్కింది.తాండూర్ ఏఎంసీ పాలకవర్గంలో యాలాల మండలానికి ప్రాధాన్యత కల్పించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి తామంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని మంగలి మల్లయ్య తెలిపారు. తనకు ఏఎంసీ డైరెక్టర్లుగా అవకాశం కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.డైరెక్టర్లుగా తమ ఎంపికకు సహకరించిన ఆర్బీఓఎల్ సీఈవో,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,యాలాల మాజీ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలకు మంగలి మల్లయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఏఎంసీ పాలకవర్గంలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మల్లయ్య పేర్కొన్నారు.

# కాళికా మాత కరుణించు తల్లి

**తాండూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి**

**భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ ఊరేగింపు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**తాండూరులో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ**

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







**తాండూరు, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో కొలువుదీరిన శ్రీ కాళికాదేవి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కిటకిటలాడగా, ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, పల్లకి సేవ ఊరేగింపుతో తాండూరు పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ అధికారి నరేందర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తాండూరు ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి మరింతగా చేకూరాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

బోనాల జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అమ్మవారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని అమ్మవారికి సమర్పించగా, పలువురు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రత్యేక ప్రతీకగా నిలుస్తుందనేది స్పష్టంగా కనిపించిందన్నారు. గ్రామదేవతలను, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ప్రజలు తమ కుటుంబాలు, గ్రామాలు, ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం ఈ పండుగలో ప్రధాన విశ్వాసం. అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా తమ మొక్కులు తీర్చుకోవడం, కృతజ్ఞతలు తెలియజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి, తలపై ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. బోనం సమర్పణతో పాటు పూజలు, ఊరేగింపులు, పల్లకి సేవలు, మేళతాళాలు ఉత్సవాలకు మరింత శోభను తీసుకొస్తాయి. ఈ పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు వారి సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది.

భక్తులతో కిటకిటలాడిన ఆలయ పరిసరాలు శ్రీ కాళికాదేవి అమ్మవారి దర్శనం కోసం తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో తాండూరు నియోజకవర్గం సుఖసంతోషాలతో, సుభిక్షంతో, శాంతియుత వాతావరణంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భక్తులు ఆకాంక్షించారు. జై కాళికా మాత అంటూ భక్తుల నినాదాలతో తాండూరు పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ పీఠంపై నేతల గురి

**పీఏసీఎస్ చైర్మన్ దక్కించుకునేందుకు ఎమ్మెల్యే ఇంటి చుట్టూ చక్కర్లు**

**తమకే పీఏసీఎస్ చైర్మన్ వస్తుందని నాయకుల ఆశాభావం**

**నామినేటెడ్ పదవులకై కదులుతున్న కాంగ్రెస్ నేతలు..**



**తలకొండపల్లి,ఆగస్టు 09(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలని నిర్ణయించడంతో తలకొండపల్లి పీఏసీఎస్ పీఠంపై స్థానిక నేతల ఆశలు పెరిగాయి.చైర్మన్ పదవి తమకే దక్కుతుందనే ఆశతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇంటి చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.తమ పేరును పైస్థాయి వరకు సిఫారసు చేయాలని కోరుతూ తలకొండపల్లి పలువురు నేతలు ఇప్పటికే కీలక నేతలను కలిశారు.రాష్ట్రవ్యాప్తంగా 906 సహకార సంఘాలకు 11,778 పదవులు నామినేటెడ్ పద్ధతిలో భర్తీ కానున్న నేపథ్యంలో తలకొండపల్లి పీఏసీఎస్ లో కూడా కొత్త పాలకవర్గం ఏర్పాటుకు ప్రక్రియ వేగవంతమైంది.ప్రస్తుతం పర్సన్ ఇన్ చార్జీలతో పాలన సాగుతుండగా కొత్త కమిటీ వచ్చాక రైతులకు రుణాలు,ఎరువుల సరఫరా,ధాన్యం కొనుగోళ్లలో మెరుగైన సేవలు అందుతాయని రైతులు ఆశిస్తున్నారు.పీఏసీఎస్ చైర్మన్ తోపాటు 12 మంది సభ్యులను నియమించే అవకాశం ఉండడంతో పార్టీలోని సీనియర్లు,యువ నాయకులు,అందరూ తమ వాటా కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పాత్ర లెక్కలు**

గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు ఎంత కష్టపడ్డారు? ఎవరు ఎన్ని ఓట్లు తెప్పించారు? అనే లెక్కలు కూడా ఇప్పుడు తెరపైకి వచ్చాయి. "మేము బూత్ స్థాయి నుంచి పనిచేశాం" అంటూ కొందరు, "మేము ఫండింగ్ చేశాం" అంటూ మరికొందరు లాబీయింగ్ చేస్తున్నారు.

**ఇన్చార్జ్ వర్సెస్ ఆశావహులు**

ప్రస్తుతం ఇన్చార్జిగా కొనసాగుతున్న పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి గత ఏడాదిగా నేనే అన్ని బాధ్యతలు చూస్తున్నాను.రెండు దశాబ్దాల పాటు అనుభవం ఉంది కాబట్టి మళ్లీ అవకాశం నాకే దక్కుతుంది" అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్ పార్టీలో బలంగా వినిపిస్తోంది.దీంతో ఇన్చార్జ్ కి గట్టి పోటీ ఏర్పడింది.

2 దశాబ్దాల తర్వాతనైనా బీసీ, ఎస్సీ సామాజికవర్గానికి పీఏసీఏస్ పీఠం దక్కేనా

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తున్నామని ప్రకటించడంతో తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పీఠంపై బీసీలు మీ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన కీలక నేతలు ఆశలు పెంచుకుంది.సామాజిక న్యాయం పేరుతో ఈసారి బీసీ, ఎస్సీలకి అవకాశం ఇవ్వాలనే చర్చ మండలంలో జోరుగా సాగుతోంది.ఎమ్మెల్యే ఎవరి పేరు ఖరారు చేస్తారనే దానిపై అందరి దృష్టి ఉంది.ప్రభుత్వం త్వరలో జాబితా ప్రకటించే అవకాశం ఉండడంతో బీసీ,ఎస్సీ నాయకుల్లో ఆశలు,ఆందోళన విపరీతంగా పెరిగిపోయింది.

# మేడ్చల్ సర్కిల్‌లో ఆ ఇద్దరు చైన్‌మెన్లదే హవా!

**టౌన్‌ప్లానింగ్‌లో పాతుకుపోయిన కాంట్రాక్టు సిబ్బంది.. బదిలీ చేసినా కదలని వైనం?**

**అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్ల ఆరోపణలు.. ముడుపులు చెల్లిస్తే అండగా నిలుస్తున్నారంటూ విమర్శలు!**




**మేడ్చల్, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఇద్దరు చైన్‌మెన్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పేరుకు కాంట్రాక్టు ఉద్యోగులే అయినప్పటికీ.. పర్మినెంట్ అధికారుల మాదిరిగా హవా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు వీరిద్దరిని బదిలీ చేసినప్పటికీ మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలోనే టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొనసాగుతుండటం వెనుక అసలు మతలబేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మేడ్చల్ సర్కిల్ పరిధిలో నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాల పరిశీలన వంటి అంశాల్లో చైన్‌మెన్ల పాత్ర కీలకంగా మారినట్లు తెలుస్తోంది. ఇదే అదనుగా అక్రమ నిర్మాణదారుల నుంచి అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముడుపులు చెల్లించిన నిర్మాణదారుల విషయంలో నిబంధనలు పక్కనపెట్టి వారికి వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. బదిలీ ఉత్తర్వులు ఉన్నా అదే కార్యాలయంలో కొనసాగింపు ఎలా సాధ్యమవుతోంది? కాంట్రాక్టు సిబ్బందికి ఇంతటి అధికారిక ప్రాధాన్యత ఎవరి అండతో లభిస్తోంది? అక్రమ నిర్మాణాల విషయంలో వీరి పాత్రపై ఉన్నతాధికారులు ఎప్పుడైనా విచారణ చేపట్టారా? అనే ప్రశ్నలు ఇప్పుడు మేడ్చల్ సర్కిల్‌లో వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సిబ్బందే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు నిజమైతే.. ఇది కేవలం వ్యక్తుల వ్యవహారం కాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరుపైనే తీవ్ర ప్రశ్నలు లేవనెత్తే అంశం. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# జన్మదిన వేళ.. హరీశ్‌రావు ఆశీస్సులు!

**ఆత్మీయ నేతను కలిసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్**



**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్ తన జన్మదిన సందర్భంగా సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆశీస్సులు తీసుకున్నారు. శిశుపాల్‌కు హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేళ ఆత్మీయ నేత ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని శిశుపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఊరెళ్లలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

**రూ.2.50 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం**



**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల 1వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ.2.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులను కౌన్సిల్ దూత మల్లేష్, మున్సిపల్ కమిషనర్ యాదగిరితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణంతో స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగి పారిశుధ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, చాన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో కన్నుల పండువగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు

**పోతరాజు విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణ**

**క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకను తిలకించిన ప్రజలు, భక్తులు**



**ఫతేనగర్ ఆగష్టు 10:(నిఘా న్యూస్ )** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు సోమవారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకకు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల కోలాటాలు, పోతరాజుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫతేనగర్ నడిబొడ్డున సాగిన ఊరేగింపుతో పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి. మహిళలు, యువత, కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, టీపీసీసీ ప్రోటోకాల్ ్ట కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. రాజు ముదిరాజ్, కె. రమేష్, డీసీసీ కార్యదర్శి కె. వినయ్, బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్, ఎస్.ఆర్. ఏసీపీ రాఘవేందర్ రావు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కాంగ్రెస్ కార్యకర్తలు, క్రాంతి ముదిరాజ్ మిత్రబృందం, స్నేహితులు,

# కుమ్మరిగూడలో ఐక్యతతో చాటిన బోనాల పండుగ

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు**



**కొత్తూరు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** గ్రామాల్లో నిర్వహించే బోనాల పండుగలు భక్తి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని కుమ్మరిగూడ గ్రామస్తులు అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.గ్రామంలోని వీధులలో భక్తుల సందడితో కళకళలాడాయి,ఐక్యతతో చాటిన బోనాల పండుగ కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలంతా ఒకే వేదికపై కలసి పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ర్యాగింగ్..!?

చెప్పినట్టు వినలేదని విద్యార్థిపై దాడి

యాజమాన్య నిర్లక్ష్యంతోనే రెచ్చిపోయిన ముగ్గురు విద్యార్థులు

**ఉప్పల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి)** ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ర్యాగింగ్ భూతం పెట్రేగిపోయింది. ప్రభుత్వం చెప్పినా పోలీసులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ కాలేజీ యాజమాన్య నిర్లక్ష్యం తో విద్యార్థులు తప్పుడు మార్గంలోనే నడుస్తున్నారు. ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఎల్బీనగర్‌కు చెందిన ఓ విద్యార్థి చదువుతున్నాడు. అదే కళాశాల కు చెందిన (1) ఛత్రీష్,(2)యశ్వంత్,(3) వినయ్, లు ఎల్బీనగర్‌కు చెందిన విద్యార్థి పట్ల దురుసుగా ప్రవర్తించడం తో పాటు ర్యాగింగ్ చేశారు. ఆ విద్యార్థి చెప్పినట్టు వినలేదని కళాశాలలోని వాష్‌రూమ్‌లోకి తీసుకెళ్లారు. ఆ విద్యార్థి పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. తమ మాట వినడం లేదని చివరకు ఆ విద్యార్థిని యశ్వంత్, వినయ్‌లు తన గట్టిగా పట్టుకోగా, ఛత్రీష్ దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. దీంతో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు ఈ క్రమంలో వారు అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను లాక్కొని, దానిని సైతం పాడుచేశారు. అంతేకాకుండా (1) ఛత్రీష్, (2) యశ్వంత్, (3) వినయ్ లు గతంలో కూడా పలుమార్లు ఆ విద్యార్థితో దురుసుగానే ప్రవర్తించారు. అయినప్పటికీ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఆ విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గతంలోనే చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఎట్టకేలకు బాధితుడి తండ్రి ఫిర్యాదుతో ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాళికామాతను దర్శించుకున్న పట్టణ సీఐ పరమేష్ వర్గౌడ్

కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

సీఐని సన్మానించిన దేవాదాయ శాఖ అధికారి నరేందర్

భక్తిశ్రద్ధలతో కొనసాగిన శ్రీ కాళికాదేవి బోనాల ఉత్సవాలు



**తాండూరు, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా తాండూరు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరమేష్ గౌడ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం దేవాదాయ శాఖ అధికారి నరేందర్ సీఐ పరమేష్ గౌడ్ , ఆయన కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సిఐ ఆకాంక్షించారు. శ్రీ కాళికాదేవి బోనాల జాతర సందర్భంగా తాండూరు పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పల్లకి సేవ, ఊరేగింపు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది పర్యవేక్షణ కొనసాగించారు. ఆలయ నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో భాగంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ కుటుంబాలు, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ కాళికాదేవి బోనాల ఉత్సవాలు తాండూరులో భక్తి పారవశ్యాన్ని నింపుకుంది.



# శ్రీరామ్ నగర్‌లో అంబరానంటిన బోనాల సంబరాలు

భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా వేడుకలు అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

5 వ వార్డు సభ్యుడు తమ్మలి భరత్



**మొయినాబాద్ : ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో బోనాల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ఆలయానికి తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. డప్పుల మోతలు, భక్తి గీతాలతో వీధులన్నీ మార్మోగాయి. ఈ సందర్భంగా 5వ వార్డు సభ్యుడు తమ్మలి భరత్ మాట్లాడుతూ... శ్రీరామ్ నగర్ గ్రామంలో బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. బోనాల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. యువత, చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు,

# పట్నం కుటుంబానికి ఎమ్మెల్యే యాదయ్య పరామర్శ

రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి



**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి):** మాతృ వియోగానికి గురైన ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరామర్శించారు. పట్నం మహేందర్‌రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ మృతి నేపథ్యంలో సోమవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే.. రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహేందర్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రుక్కమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు గుండి ప్రవీణ్‌గౌడ్, శంకర్‌పల్లి నాయకులు బీ.వెంకట్‌రెడ్డి, పొడుగు శ్రీనివాస్, సాంబశివరావు, జయరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

6 కిలోల గంజాయి స్వాధీనం




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు10(ప్రజాజ్యోతి)** ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు, కొనుగోలు చేసేందుకు వచ్చిన మరో వ్యక్తిని ఎల్‌బీనగర్ పోలీసులు, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు సంయుక్తంగా అరెస్టు చేశారు.వారి నుంచి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులోని సిల్వర్ ప్లేట్ హోటల్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఓ మహిళ,ఆమె సహచరుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సునీతా నాగ్ (30), పోజ్జా దిర్డో (26)గా గుర్తించారు. వీరు ఒడిశా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తేలింది.కిలో రూ.3,500కు కొనుగోలు రూ.14 వేలకు విక్రయం. విచారణలో సునీతా నాగ్ ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా పులపల్లికి చెందిన లక్షణ్ వద్ద కిలో గంజాయిని రూ.3,500 చొప్పున కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపింది. అనంతరం ఆమె తన సహచరుడు పోజ్జా దిర్డోతో కలిసి సుక్మా నుంచి ఆటోలో భద్రాచలం చేరుకుని, అక్కడి నుంచి బస్సులో హైదరాబాద్‌కు వచ్చినట్లు వెల్లడైంది. ఎల్‌బీనగర్‌కు చేరుకున్న అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మంచాల రాజేశ్ (27)ను కలిసినట్లు పోలీసులు తెలిపారు.రాజేశ్ పెయింటర్‌గా పనిచేస్తున్నట్లు,అన్నారం గ్రామం,వంగూరు మండలం,నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. గంజాయిని కిలో రూ.14 వేల చొప్పున విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తులు, కొనుగోలుదారుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కనకమామిడిలో ఎన్‌ఎన్‌సీ బ్రదర్స్ ఘనంగా తొట్టెల ఊరేగింపు

భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా వేడుకలు.. గ్రామంలో మార్మోగిన భక్తి నినాదాలు





**మొయినాబాద్ : ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో సోమవారం సాయంత్రం ఎన్‌ఎన్‌సీ బ్రదర్స్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన తొట్టెల ఊరేగింపులో మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి ఉత్సాహాన్ని చాటుకున్నారు. డప్పుల మోతలు, భక్తి గీతాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి దివ్య మురళీధర్ రెడ్డి పాల్గొని ఎన్‌ఎన్‌సీ బ్రదర్స్ నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. అనంతరం నిర్వాహకులను సన్మానించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావనకు ఇలాంటి కార్యక్రమాలు ప్రతీకగా నిలుస్తాయని శ్రీ దివ్య రెడ్డి అన్నారు. తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రశాంతత, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఎన్‌ఎన్‌సీ బ్రదర్స్ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ధరలు తగ్గించాలి.. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి




**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి ):** నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కే.రామస్వామి డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపు మేరకు చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. కేంద్రంలోని ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరుగుతున్నా కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నా దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నారని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు పని గంటలు పెరిగే ప్రమాదం ఉందని, యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు దెబ్బతింటుందని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి.మక్బూల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జే.అంజయ్య, ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు అశోక్, బీఓసీ మండల అధ్యక్షుడు జే.శ్రీను, నాయకులు శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికులు బాబు, హనుమంతు, లలిత, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి తారానగర్ లో తుల్జా భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ తుల్జా భవాని అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు,గ్రామ పెద్దలు,భక్తులను ఆప్యాయంగా కలుసుకుని బోనాల మహోత్సవాల విశిష్టతను కొనియాడారు. తెలంగాణ సంస్కృతి,ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల మహోత్సవాలు సమాజంలో ఐక్యత, సామరస్య భావాలను మరింత బలోపేతం చేయడంలో విశిష్ట పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు,భక్తులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.
ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు,